ప్రజాశక్తి

గురువారం 25 జనవరి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ఆర్థిక బకాయిలు చెల్లించాలని

యుటిఎఫ్ నిరసన

వార్త 4, 5లో



మచిలీపట్నంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న యుటిఎఫ్ నేతలు



సోషలిస్టు వ్యవస్థాపకులు విఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా విజయవాడలోని లెనిన్ విగ్రహం వద్ద బుధవారం ఆట-పాట- మాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు జానపదగేయాలకు చిన్నారులు చేసిన నృత్యప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వార్త మెయిన్‌లో

గోనె సంచుల్లేవు... కల్లాల్లోనే ధాన్యం

- కలెక్టర్‌కు రైతులు, కౌలు రైతుల ఫిర్యాదు
- కాపలా కాయలేక పోతున్నామంటూ అధికారుల ముందు ఆవేదన

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఆర్‌బికెల్లో గోనె సంచుల్లేవంటున్నారు... ధాన్యం కల్లాల్లోనే ఉంది... మంచులో ప్రతిరోజూ కాపలా కాస్తున్నా... నా ఆరోగ్యం పాడవుతుంది... అంటూ ఉంగుటూరుకు చెందిన కౌలురైతు అజ్జీర వెంకటేశ్వరరావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉంగుటూరు మండలంలోని ఎలుకపాడుకు చెందిన కౌలు రైతు అజ్మీర వెంకటేశ్వరరావు బుధవారం మధ్యాహ్నం తన సమస్యను ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత 15 రోజులుగా ధాన్యం కల్లాల్లోనే ఉంచానని, మంచులో కాపలా కాయడం వల్ల ఆరోగ్యం క్షీణించిందని వాపోయాడు. దీంతో స్పందించిన కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు వెంటనే సివిల్ సప్లై అధికారులను క్షేత్రస్థాయికి పంపి విచారించారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఉంగుటూరు ఆర్‌బికెకు వచ్చిన సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ బి.సృజన రైతులు, కౌలురైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులను అడిగితే గోనె సంచులు అందుబాటులో లేవని చెబుతున్నారని చెప్పారు. పొణుకుమాడుకు చెందిన రైతు అన్నే శివప్రసాద్



అధికారులకు సమస్యను వివరిస్తున్న రైతులు, కౌలురైతులు

మాట్లాడుతూ తాను కుప్పనూర్చి 25 రోజులవుతుందని, ధాన్యాన్ని మిల్లుకు తరలించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మరికొందరు రైతులు కూడా తాము ధాన్యం విక్రయానికి గోనె సంచుల కొరతతో ఇబ్బందులు పడుతూ మనోవేదనతో అనారోగ్యాలకు గురవుతున్నామని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ధాన్యాన్ని సుదూర ప్రాంతంలో ఉన్న మిల్లులకు తరలించడంతో రవాణా ఖర్చులు తలకుమించిన భారంగా మారాయని, వాటిని తామే భరించాల్సి వస్తుందని అన్నారు. గతేడాది రవాణా ఖర్చులు రైతులకు చెల్లిస్తామని నేటికీ చెల్లించలేదన్నారు. దీనికి స్పందించిన సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ సృజన మాట్లాడుతూ మండలంలో ఆన్లైన్లో (మిగతా 6లో)

జాతీయ సమైక్యత ఉట్టిపడేలా ఏర్పాట్లు

- గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న ఐజిఎంసి స్టేడియం
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

జాతీయ సమైక్యత ఉట్టిపడే విధంగా గణతంత్ర వేడుకలను నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 75వ గణతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పతాకావిష్కరణ చేస్తారని, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రులు తదితరులు పాల్గొనే గణతంత్ర వేడుకలకు తగిన విధంగా ఏర్పాట్లను పూర్తి చేయలన్నారు. ప్రధాన వేదిక, వివిఐపి, విఐపి గ్యాలరీలలో ప్రొటోకాల్ మేరకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలను వీక్షించేందుకు విచ్చేసే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా (మిగతా 6లో)



ఏర్పాట్లపై సూచనలిస్తున్న కలెక్టర్

కవాతు రిహార్సల్స్

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, వారిని రక్షించడంతో పాటు చదువులో ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంపైనా ఉందని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో డిఎంహెచ్ఒ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 'ఆడబిడ్డను రక్షించుకుందాం' అనే నినాదంపై నిర్వహించిన వ్యాసరచన , వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు ఆరో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ చినబాబు,



బాలికకు ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్

జిల్లా ఎస్‌పి పి.జాషువాలతో కలిసి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లలను పరిరక్షించటం అందరి బాధ్యతన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలు, మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, చట్టాలు రూపొందించి అమలు చేస్తూ ఆడపిల్లల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నాయని తెలిపారు. గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకూడదని, లింగ నిర్ధారణ చేసినట్లు తెలిస్తే (మిగతా 6లో)

ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

- 15 రోజులుగా మంచినీరు లేక రాజీవనగర్ వాసుల ఇబ్బందులు
- సమస్య పరిష్కారమయ్యే దాకా ఆందోళన : బాబూరావు

ప్రజాశక్తి-అజిత్ సింగ్ నగర్

పాత రాజీవ్ నగర్, కొత్త రాజీవ్ నగర్, ప్రకాష్ నగర్లలో 15 రోజులుగా మంచినీళ్లు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో బుధవారం రాజీవ్‌నగర్ వాటర్ ట్యాంకు వద్ద మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్‌కుమార్‌ను నిలదీశారు. మహిళల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రజాప్రతినిధులు,



రాజీవ్‌నగర్ ఖాళీబిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించేదిలేదని హెచ్చరించారు. వైసిపి నాయకులకు సీట్లు, పదవులు తప్ప ప్రజా సమస్యలు పట్టడంలేదని విమర్శించారు. రోజుకు రూ.40 వెచ్చించి మంచినీటిని కొనుక్కవాల్సిన పరిస్థితి విజయవాడలో ఉండటం దారుణమన్నారు. 15 రోజులుగా మంచినీరు సరఫరా కాకపోతే పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. ప్రభుత్వం, నగరపాలక సంస్థ ప్రజలపై నీటి ఛార్జీలు, చెత్త పన్ను, ఆస్తిపన్ను భారాలు మోపడంపై ఉన్న శ్రద్ధ (మిగతా 6లో)



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

మైలవరంలో ఆడుదాం ఆంధ్ర

ప్రజాశక్తి - మైలవరం : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, ఎంపిపి ఇస్లావత్ లక్ష్మీ ప్రసన్న రాణి అన్నారు. స్థానిక లకిరెడ్డి హరిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్, క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీ కుమారి, ఎం.శ్రీను, కె.చిరంజీవి, టి.తిరుపతి, పలువురు పిఈటిలు విద్యార్థులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : నిష్ణాతులైన యుటిఎఫ్ ఉపాధ్యాయులు రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఎంఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి నాగులూరు జడ్‌పిహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి నాగేశ్వరరెడ్డి మాట్లాడారు. ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువేనని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనేది ఎంఎస్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. టిడిపి నాయకులు విజయబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎంఎస్ఆర్ ఫౌండేషన్ విద్యార్థుల్లో చదువు పట్ల అవగాహన కలుగజేస్తుందని, విద్యార్థులకు ఉపయోగపడేలా కార్యక్రమాలను రూపొందించి ఉన్నత విద్యావంతులను తయారు చేయడంలో ఎంఎస్ఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రత్యేక కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - గంపలగూడెం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గంపలగూడెం మండల వైసిపి శ్రేణుల సమన్వయంలో భాగంగా ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటుచేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల వ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొద్దిసేపు చర్చలు జరిగిన అనంతరం భవిష్యత్తు కార్యక్రమాల దృష్ట్యా ప్రత్యేక కమిటీని తెరపైకి తెచ్చారు. ఇందులో తొమ్మిది మంది ప్రతినిధులను ఎంపిక చేశారు. చావా వెంకటేశ్వరరావు, చెరుకు నరసారెడ్డి, ఆలపాటి ఉమామహేశ్వరరావు, మందపాటి ఉమామహేశ్వర్ రెడ్డి, వంగల వైకుంఠం, ఐంక బాబురావు, కొత్తగుండ్ల వంశీకృష్ణ, జొన్నలగడ్డ ప్రేమ రాజు, గోసు శ్రీనివాసరావు ఎంపికైన వారిలో ఉన్నారు. ఈ సమావేశంలో మండల ముఖ్య నాయకులు గోగులమూడి కేశవరెడ్డి జెడ్పిటిసి సభ్యుడు వల్ల కరుణాకర్ రావు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో వేలం పాటలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ దేవస్థానం వద్ద వివిధ రకాల లైసెన్స్ హక్కులు పొందేందుకు నిర్వహించిన టెండర్స్ కమ్ బహిరంగ వేలం పాటలు ద్వారా అమ్మవారికి రూ.1,70,53,000లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు తెలిపారు. దేవస్థానం వద్ద బుధవారం వివిధ రకాల బహిరంగ వేలం పాటలను ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు సమక్షంలో నిర్వహించారు. ఈ వేలం పాటల్లో యాత్రికులు సమర్పించిన వస్త్రాలు పోగు చేసుకునే హక్కును గ్రామానికి చెందిన పెద్ది నారాయణ రూ.56,30,000లు, యాత్రికులకు సత్రాలు అద్దెకు ఇచ్చే హక్కును భవనారి సుబ్బారావు రూ.33,90,000లు, వాహనాలు పార్కింగ్ లైసెన్స్ హక్కును కాకాని వీర వెంకట ప్రసాద్ రూ.42,20,000లు, వాహన పూజలు వద్ద వాహనాల పూజ సామాగ్రి అమ్ముకొనే హక్కును యడ్ల గంగారాజు రూ.6,15,000లు, ఆలయంలో భక్తులకు నేతి దీపారాధనలు విక్రయించే హక్కును కోయ శ్రీనివాసరావు రూ.10,50,000లు, అధికారుల ఆదేశానుసారం యాత్రికులకు ఫోటోలు విక్రయించే హక్కును నూతలపాటి రాంబాబు 4,62,000లు, యాత్రికులచే సమర్పించే పాలు, బియ్యం, బెల్లం వగైరాలు పోగు చేసుకునే హక్కును తుమ్మిశెట్టి సోమయ్య రూ.3.70 లక్షలు, యాత్రికులకు సత్రాలు వద్ద టెంట్ సామాగ్రిని అద్దెకు ఇచ్చే హక్కును చంద్రకంటి పుల్లారావు రూ.7 లక్షలు, ఆలయ ప్రాంగణంలో యాత్రికులకు



చాపలు అద్దెకు ఇచ్చుకునే హక్కును యడ్ల గంగారాజు రూ.1.10 లక్షలు, దేవస్థానం వద్ద యాత్రికులకు బొంగు బియ్యం, మిఠాయిలు, వగైరాలు అమ్ముకొనే హక్కును యడ్ల గంగారాజు రూ.5.6 లక్షలు హెచ్చు పాటదారులుగా నిలిచారని ఆయన తెలిపారు. ఈ వేలం పాటలు కేవలం ఒక ఏడాది కాలపరిమితికి మాత్రమే వర్తిస్తాయని పేర్కొన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఈ బహిరంగ వేలం పాటలు ద్వారా అమ్మవారికి రూ.11.20 లక్షలు అదనంగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. మిగిలిన వేలం పాటలకు పాటదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. తొందరలోనే ఆ వేలం పాటలు కూడా నిర్వహిస్తామని పేపర్ ప్రకటన ద్వారా అందరికీ తెలియపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలు

జగ్గయ్యపేట: పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చే కొనుగోలు చేయబడి సరఫరా చేసిన రీడర్స్ ఆన్ డిమాండ్ పుస్తకాలు ప్రస్తుతం నోటిఫికేషన్ విడుదల కాబడిన గ్రూప్ 1, గ్రూప్ 2, ఎస్ఎస్‌సి పరీక్షలకు సంబంధించి 16 పుస్తకాలు సరఫరా చేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా, ఆనందంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఐఎబి విశ్రాంత మానేజర్ కొడాలి బాలగంగాధర్ తిలక్, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ అధికారి ఆలేటి ప్రభ పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారునికి ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - వీరులపాడు : మండలం జయంతి గ్రామ విద్యార్థి శెట్టిపల్లి కృష్ణ కుమారుడు వేణుగోపాల్ పంజాబ్‌లోని చండీగఢ్ యూనివర్సిటీలో జరగబోయే నేషనల్ వెయిటింగ్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించారు ఇందుకుగానూ ఖర్చుల నిమిత్తం జయంతి గ్రామానికి చెందిన పుట్లూరి మల్లారెడ్డి కుమార్తె డాక్టర్ చైతన్య రెడ్డి (యుఎస్ఎ) రూ.10వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి శ్రీనివాసరెడ్డి జయంతి పిఎసిఎస్ చైర్‌పర్సన్ జంగా కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తల సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని కేశినేని చిన్ని, నెట్టెం రఘురాం, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బుధవారం పర్యటించి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో ఏడు నియోజకవర్గాలు టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా అందజేస్తామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి ఇప్పటికే గెలిచిపోయిందని కేశినేని చిన్ని అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో టిడిపి గెలుపు చూసి ప్రతిపక్ష పార్టీలు భయపడే విధంగా ఉంటుందని కేశినేని చిన్ని అన్నారు.

రన్నర్స్‌గా కొండపల్లి మున్సిపాల్టీ టీం



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: గ్రామీణ స్థాయిల్లో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు సిఎం జగన్ 'ఆడుదాం ఆంధ్ర' చేపట్టడం తమకు సంతోషాన్ని కలిగిస్తోందని క్రీడాకారులు సంతోషాన్ని తెలిపారు. జెంట్స్ ఖోఖో ఫైనల్స్‌లో మైలవరం టీంతో కొండపల్లి టీం తలపడగా మైలవరం టీం విన్నర్స్‌గా నిలవగా రన్నర్స్‌గా కొండపల్లి మున్సిపాలిటీ టీం నిలిచారు. కొండపల్లి టీంకి కోచ్ గా హేమ, స్పాన్సర్‌గా కొండపల్లి మున్సిపాలిటీ ఐదో డివిజన్ కౌన్సిలర్ మొగిలి దయ బాధ్యత తీసుకున్నారు. మైలవరం నియోజకవర్గం జెంట్స్ ఖోఖో విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచిన వారిని దయ అభినందించారు.

నియోజకవర్గ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక బాలుర హైస్కూల్‌లో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘ వేంద్ర ప్రారంభిం చారు. రాఘ వేంద్ర మాట్లా డుతూ జగ్గయ్యపేట నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు వివిధ ఆటల్లో పాల్గొన్నారని, బుధవారం నియోజకవర్గస్థాయి పోటీలను ప్రారంభించామని తెలిపారు. విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా గెలిచి జగ్గయ్యపేటకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కౌన్సిలర్ కాశీ అనురాధ కిషోర్, మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - వీరులపాడు : విద్యావ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఎంపిపి కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. వీరులపాడు మండలం పెద్దపురం గ్రామంలో ఎహెచ్‌యుపి పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. సిఎం జగన్ నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మార్చారని, గత పాలకులు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారని ఎద్దేవా



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులు

చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచ్ భవిరిశెట్టి లక్ష్మి సొసైటీ అధ్యక్షులు ఆవుల ప్రసాదు మాజీ సొసైటీ అధ్యక్షులు కోటేరు సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు అప్‌లోడ్ చేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : యుడైస్‌లో భాగంగా విద్యార్థుల వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి (వన్)శ్యాంసుందర్ ఆదేశించారు. బుధవారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో సమావేశమైన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక సమయం లేదంటూ త్వరితగతిన పూర్తి చేయాలని ఉద్బోధించారు.

దోపిడీ సంగతేంటి ?

ప్రజాశక్తి - మైలవరం : చేసిన పనులకు బిల్లులు రాక వైసిపి నాయకులు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ చెబుతున్నారని, మైలవరం మండలం పుల్లూరు గ్రామంలో అధికార పార్టీ నాయకులు దోపిడీ గురించి కూడా చెబితే బాగుండేదని ఏఎంసీ మాజీ చైర్మన్ వజ్రాల కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. 3 కోట్ల రూపాయలకు పైగానే చెరువు మట్టిని నిల్వచేసి అమ్ముకుంటున్నారని ఇది ఎమ్మెల్యేకు కనిపించలేదా అని ప్రశ్నించారు. పేదల ఇంటి నిర్మాణాలకు ఇచ్చిన ఇసుక, సిమెంట్, ఐరన్, పంచాయతీ ట్రాక్టర్‌ను వారి సొంత అవసరాలకు వినియోగించు కుంటుంది నిజం కాదా, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కంచికచర్ల : గొట్టుముక్కలలో నందిగామ ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు బుధవారం 'గడపగడపకు -మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మంచి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందన్నారు.

వాటర్ పంప్ హౌస్ పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: వైసిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాస్, కౌన్సిలర్లు బుధవారం వాటర్ పంప్ హౌస్ పరిశీలించారు. రెండు రోజులుగా మంచినీటి సరఫరా జరగకపోవడంతో వాటర్ పంప్‌హౌస్‌ను వైసిపి మున్సిపల్ కౌన్సిలర్లు తాగే నీటిలో బురద కలవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తాగునీరు అందించడంలో కౌన్సిల రేలుగా తాము విఫలమయ్యామని అంటూ, బురద నీరు మంచినీటి బెడ్‌లలో కలుస్తుంటే విటిపిఎస్ అధికారులు, స్థానిక అధికారులు ఏం చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

కులగణన సర్వే ముమ్మరం

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని నరసరావుపాలెం గ్రామంలో కుల గణన సర్వేను వాలంటీర్లు నిర్వహించారు. ఈనెల 28 నాటికి పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి అరుంధతి దేవి సూచించడంతో ముమ్మరంగా సర్వే చేసే పనిలో గ్రామ సచివాలయ వాలంటీర్లు నిమగ్నమయ్యారు. అరుంధతి దేవి మాట్లాడుతూ కులగణన నిర్దిష్ట గడువు మేరకు పూర్తి చేయడానికి సచివాలయం వారీగా కార్యాచరణ సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి కార్యదర్శి కోటేశ్వరరావు సుజాత పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు : అక్షయ డెవలపర్స్ అధినేత, జనసేన పార్టీ నాయకులు మాదివాడ వెంకటకష చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు జనసేన పార్టీ నేతలు పేర్కొన్నారు. బుధవారం మాదివాడ వెంకటకృష్ణ 30 వేల రూపాయల ఆర్థిక సహాయంతో కోడూరు మండల పరిధిలోని 250 మంది యానాది కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఉల్లిపాలెం గ్రామంలోని యానాదుల కాలనీ వద్ద యానాది మహానాడు జిల్లా అధ్యక్షులు మంగళగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాదివాడ వెంకట కష్ణ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా కూడా ఆరు మండలాల్లో యానాది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టామని, చలికాలంలో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, ఉమ్మడి కష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత, పిట్లంక గ్రామ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు లంకె భాస్కరరావు పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే హక్కుల సాధన

ప్రజాశక్తి-పెదపారుపూడి : ఉద్యోగుల హక్కులను పోరాటాల ద్వారా అయినా సాధించుకుంటామని రాష్ట్ర టైపిస్ట్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొలుసు ఏసుబాబు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాష్ట్ర టైపిస్ట్స్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ 2024 డైరీని కష్ణా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) వీర్ల జ్యోతిబసు, ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ. కష్ణా, మచిలీపట్నం చేతుల మీదగా ఆవిష్కరణ చేశారు. ఉమ్మడి కష్ణాజిల్లా టైపుస్ట్స్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.వి.ఎస్ .వి.ప్రసాదరావు, వివిధ డిపార్ట్మెంట్ల టైపిస్టులు పాల్గొన్నారు.

పేర్ని నాని వ్యాఖ్యలకు ఖండన



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కార్మిక వర్గల నుండి ఎదిగిన పేర్ని నానికి కార్మిక వర్గానికి, రాజకీయ పార్టీలకు తేడా తెలియదా అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలి నాయుడు అన్నారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలినాయుడు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో 42 రోజులుగా అలుపెరుగని పోరాటం కొనసాగించి విజయం సాధించారని గుర్తు చేశారు. అయితే పోరాటంలో బాగంగా కలక్టరేట్ ధర్నా చౌక్ లో నిర్వహించిన నిరవధిక సమ్మె దీక్షలో ఉన్న అంగన్ వాడీ కార్యకర్తల వద్దకు ఈ నెల 22 వ తేదీన అనగా సోమవారం మచిలీపట్నం శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య వెళ్లి సిఐటియు కూడా ఒక రాజకీయ పార్టీ అని వారిని నమ్మి మీరు ఉద్యోగాలు పోగట్టుకోవద్దు అని అనుచితంగా మాట్లాడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. పేర్ని నాని తండ్రి,పేర్ని కష్ణమూర్తి రిక్షా కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులుగా చేశారని, పేర్ని నాని నేషనల్ మజ్దూర్ యూనియన్,బెల్ కంపెనీ యూనియన్ నాయకుడిగా చేసి రాజకీయంగా ఎదిగిన నాని కుటుంబం కార్మిక సంఘాలకు, పార్టీలకు తేడా తెలియకుండా మాట్లాడం ఏమిటంటూ ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి సి హెచ్ జయరావ్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి, సిఐటియు కోశాధికారి బూర సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆసరా పేరుతో మహిళలకు టోకరా : కొనకళ్ల

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో కోటి 14 లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉంటే వారిలో కేవలం 79 లక్షల మందికే ఆసరా అని సకాలంలో డ్వాక్రా రుణాలు చెల్లించిన 75 శాతం మందికి టోకరా వేశారంటూ మాజీ పార్లమెంట్ సభ్యులు, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు విమర్శించారు. బుధవారం స్థానిక పార్లమెంట్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో నారాయణరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మహిళలకు వేసింది ఆసరా కాదు టోకరా అంటూ ఎద్దేవా చేశారు. నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ కి 5 లక్షల వరకు వర్తింప చేస్తే తను అధికారంలోకి వస్తే 10 లక్షలు పెంచుతున్న నమ్మించి తీర అధికారంలోకి రాగానే 3 లక్షలకు కుదించి మహిళలను మోసం చేశారన్నారు. ఉన్నతి పథకంతో ఎస్సీ ఎస్టీ మహిళలకు చంద్రబాబు 800 కోట్లు ఇస్తే జగన్ రెడ్డి ఆ పథకాన్ని రద్దుచేసి ఎస్సీ ఎస్టీ మహిళలను మోసం చేశాడన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం ,జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ,కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, కార్పొరేటర్లు చిత్తజల్లు రాము, అన్నం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా పరిటాల రవి వర్ధంతి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక బైపాస్‌రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో బుదవారం పరిటాల రవి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పరిటాల రవి చిత్రపటానికి టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లో పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ భూసామ్య వ్యవస్థ, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల భూ హక్కులు కాపాడిన పోరాటయోధుడు పరిటాల రవి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు మిక్కిలినేని రమేష్, లింగం చిట్టిబాబు, ఏసుపాదం, పాల్గొన్నారు

నియోజకవర్గ పోటీలు ప్రారంభం



అవనిగడ్డలో పోటీలు ప్రారంభిస్తున్న రమేష్‌బాబు



గుడివాడలో క్రికెట్ బ్యాట్‌లు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో బుధవారం నియోజకవర్గ క్రీడలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ప్రత్యేక అధికారి మహ్మద్ హాజీ బేగ్ పురుషుల క్రికెట్, ఖో ఖో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం యంపిడిఓ సత్య కుమార్, యంఇఓ కమల, హెచ్.యం రవీంద్ర భవాని, ఈ ఓ పి ఆర్ డి వెంకటేశ్వరమ్మ, క్రీడా అంబాసిడర్ లు సునీత, నాగ ప్రత్యూష గన్నవరం నియోజక వర్గ క్రీడా సామన్వయ కర్త ధనియాల నాగరాజులు హాజరయ్యారు. కాగా క్రికెట్ పోటీలో బాపులపాడు జట్టు ఉంగుటూరు జట్టుపై గెలుపొందగా ఉంగుటూరు ఖో ఖో జట్టు బాపులపాడు జట్టు పై గెలిచింది.**ప్రజాశక్తి-అవనిగడ్డ** : మారుమూల గ్రామాలలో మరుగునపడి కనిపించని ఆణిముత్యాలను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. బుధవారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి ఆటల పోటీలను ఆర్డిఓ వాణి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయని, ఈనెల 27వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయని చెప్పారు. నియోజక వర్గ స్థాయిలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తారని అక్కడ కూడా తమ ప్రతిభను చాటితే రాష్ట్ర జట్టుకు ఎంపిక అవుతారని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని క్రికెట్ టు వాలీబాల్ కబడ్డీ క్రీడాకారులతో ఉత్సాహంగా పాల్గొని ఆటలు ఆడారు. ఈ కార్యక్రమాన్ని తొలుత ఆర్డిఓ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ పులిగడ్డ సర్పంచులు గో రుముచ్చు ఉమా, దాసరి విజయ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, రాష్ట్ర యువజన విభాగం సమీక్ష కార్యదర్శి గాజుల జయ గోపాల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్** : ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిం చటంలో, ప్రతి వ్యక్తి ఫిట్‌గా, చురుకుగా ఉండటంలో క్రీడల ప్రాముఖ్యతను అందరం తెలుసుకోవాలని మచిలీపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కష్ణమూర్తి (కిట్టు) పేర్కొన్నారు. బుధవారం స్థానిక నోబుల్ కళాశాలలో జరిగిన ఆడుదాం ఆంధ్ర సచివాలయ స్థాయి, మండల స్థాయిలో 9 రోజులపాటు వివిధ జట్ల మధ్య ఆతల పోటీలు ముగించుకొని ప్రస్తుతం నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల ప్రారంభించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మచిలీపట్టణం నియోజకవర్గంలో 385 జట్లు వివిధ పోటీలలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నోబుల్ కళాశాలలో వాలీబాల్, బాల్‌బాట్మింటన్ బాలభవన్ లో జరగనుండగా ఈ నెల 29వ తేదీన క్రికెట్ పోటీలు నేషనల్ కళాశాలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. తాళ్లపాలెం, టెంపుల్ కాలనీ , రైలుపేట జట్ల మధ్య వాలీబాల్ పోటీలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, నోబుల్ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ ఎర్నెస్ట్, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి , శీలం భారతీ, డీ ఎల్ డీ ఓ పద్మ, 13 వ డివిజన్ కార్పొరేటర్ గాజుల శ్రీదేవి భగవాన్, వ్యాయమ ఉపాధ్యాయులు రమేష్ , చిన్నం బాబురావు,అశోక్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర గుడివాడ నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ మురళికష్ణ, వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీనులు క్రీడా పోటీలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నందివాడ ,గుడ్లవల్లేరు. గుడివాడఅర్బన్ రూరల్ సంయుక్త జట్లు పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఈనెల 27వ తేదీ వరకు పోటీలు జరుగుతాయన్నారు. మట్టిలోని మాణిక్యాలను గుర్తించాలనే లక్ష్యంతో సీఎం జగన్ ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎంతో విజయవంతమైందన్నారు. వైసిపి నాయకులు షేక్ బాజీ, విద్యాశాఖ, క్రీడాశాఖల అధికారులు, పలు ప్రభుత్వ పాఠశాలల పిఇటిలు, క్రీడాకారులు, పాల్గొన్నారు.



నిందితులను అరెస్టు చేయాలని నిరసన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరానికి చెందిన టిడిపి నాయకులు కాసరనేని రంగబాబుపై సుఫారి గుండాల దాడికి కారణమైన అధికార పార్టీ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాత్రి గన్నవరంలోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద టిడిపి నాయకులు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పట్టపగలు వస్తారు హోటల్ దగ్గర జనం చూస్తుండగా రౌడీ మూకలు కర్రలతో దాడి చేసి రంగబాబును ఇష్టం వచ్చినట్లుగా చితకబాదారన్నారు. దీని వెనుక నియోజకవర్గం ప్రజాప్రతినిధి పాత్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు ఈ సంఘటనలో నిందితులపై 326 సెక్షన్ నమోదు చేయడం సరికాదని, ఇప్పటికైనా ఆ సెక్షన్ ను 306 గా ఆల్టర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే సుధీర్, ఫణి శేఖర్, సురేష్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బ్యానర్ తొలగించిన వారిపై చర్యలు కోరుతూ ఫిర్యాదు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :బ్యానర్ తీసేసిన వారిపై వెంటనే తగిన చర్యలు చేపట్టాలని స్థానిక పాస్టర్లు డిమాండ్ చేశారు. స్థానిక హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో సువార్త మీటింగ్ నిమిత్తం ఒక బ్యానర్ ఏర్పాటు చేయగా గత రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు తీసివేశారని వారు తెలిపారు. బుధవారం స్థానిక పాస్టర్లు బానర్ తీసివేసిన గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి వారిపైన చర్యలు తీసుకోవాలని హనుమాన్ జంక్షన్ ఎస్సై జనార్ధనకు ఫిర్యాదు చేశారు. ప్రశాంతంగా ఉండే బాపులపాడు గ్రామంలో కొందరు వ్యక్తులు కావాలనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని, సహించేది లేదని వారు హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన బ్యానరు తీసివేయడం గర్హనీయమని, వారిని గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గంటా రత్నంభూషణం, పాస్టర్ రెడ్డి రవి స్టాలిన్, పాస్టర్ శుభకర్, బిషప్ రత్నబాబు, పాస్టర్ పేతురు, పాస్టర్ మురళి, పాస్టర్ జేమ్స్, పాస్టర్ జోజి తదితరులు పాల్గొన్నారు.

మిరప దిగుబడులపై అవగాహన

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలంలో రైతులు ఎక్కువ శాతం మిరప పంట సాగు చేస్తున్నందున మంచి దిగుబడి కోసం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను ఉద్యానవన శాఖ అధికారి ఎన్ రమేష్ బుధవారం రైతులకు వివరించారు. మిర్చి పంటలో ఎండు తెగులు నివారణకు కాప్రాక్సి క్లోరైడ్ లీటర్ నీటికి మూడు గ్రాములు చొప్పున కలిపి మొక్క మొదలలో పిచికారి చేయాలన్నారు. కాయ కుళ్ళు తెగులు నివారణకు అజక్సాస్టోబిన్ లీటర్ నీటికి ఒక ఎమ్మెల్ చొప్పున కలిపి పిచికారి చేయాలని, అలాగే ఆకుమచ్చ తెగులు నివారణకు మాన్కో జబ్ రెండున్నర గ్రాములు నీటిలో కలిపి బాగా పిచికారి చేసుకోవాలి అన్నారు. రసం పీల్చే పురుగు తామర పురుగు నల్లి నివారణలకు మిరప నారు దశలోనే ఒక సెంటు నార్మడికి 80 గ్రాములు చొప్పున ఫ్రీ ఫెనల్ గుళికలు జల్లుకోవాలన్నారు. కాయ తొలిచ పురుగు నివారణకు యమయాక్టిన్ బెంజిమెట్ లీటర్ నీటికి ఐదు గ్రాములు ప్లు బెండి అమైడ్ మూడు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.





నివాళులర్పిస్తున్న డి.వి.కృష్ణ, తదితరులు

దుగ్గి చెన్నారెడ్డికి నివాళి

ప్రజాశక్తి - విసన్నపేట : ఆంధ్ర, తెలంగాణాల మధ్య సమాచారకర్తగా చేస్తూ సిపిఎంలో కొనసాగుతూ మృతిచెందిన దుగ్గి చెన్నారెడ్డికి బుధవారం పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వారిలో సిపిఎం రాష్ట్ర కంట్రోల్ చైర్మన్ బిఆర్.తులసిరావు, సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ సిపిఎం మాజీ కార్యవర్గ సభ్యులు ఎస్.నాగేశ్వర్ రెడ్డి, జిల్లా మాజీ కమిటీ సభ్యులు గుల్లపల్లివెంకటరత్నం, విస్సన్నపేట సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, గంపలగూడెం సిపిఎం నాయకులు వీరారెడ్డి చాట్రాయి మండల నాయకులు రాజారావు విస్సన్నపేట సిపిఎం నాయకులు మేకల జ్ఞాన రత్నం ధనలక్ష్మి సిఐటియు నాయకులు ఆకుల శ్రీనివాసరావు రెడ్డిగూడెం మండల నాయకులు మద్ది రెడ్డి మాధవరెడ్డి వెంకటరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు పంతగాని వీరకోటి మాస్టర్ బిసిహెచ్.సూర్యనారాయణ మాస్టర్ రామకృష్ణారెడ్డి మాస్టర్ సత్యనారాయణ రెడ్డి మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు. తులసిరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చెన్నారెడ్డి కమ్యూనిస్టు పార్టీకి రహస్యాలు గోప్యంగా ఉంచి పేదల పక్షాన పోరాడారని పుట్రెలలో 100 ఎకరాల భూమిని పంచిన ఘనత చెన్నారెడ్డికి ఉందన్నారు. ఆయన 98 సంవత్సరాలలో నిరంతరం ప్రజల కోసం ఆలోచించారని అలాంటి మృతి కమ్యూనిస్టుకు తీరని లోటని అన్నారు. కుమారుడు శ్రీనివాస్ రెడ్డికి ధైర్యం తెలిపారు.



శిబిరం నిర్వహించిన వైద్య సిబ్బంది

రాజీవ్‌నగర్‌లో ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల కోసం రాజీవ్ నగర్ యుపిహెచ్ హాస్పటల్ దగ్గరలోని 273 సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య అధికారి రాథోడ్ ఆధ్వర్యంలో పేషెంట్లకు వైద్య పరీక్షలు బిపి షుగర్‌కు పరీక్షలు నిర్వహించి వాటికి తగిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ఆశాలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ గన్నవరం డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. మండలంలోని గౌరవరం గ్రామంలో ఏర్పాటు చేశారు. జిల్లా పశుగణాభివద్ధి ఉపసంచారకులు డాక్టర్ శ్రీనివాసరావు కొత్తగా లింగ నిర్ధారణ వీర్యము సబ్సిడీలో అందుబాటులో ఉన్నందున ఎద అయినప్పుడు ఈ వీర్యం ద్వారా కత్రిమ గర్భోత్పత్తి చేపడితే 90శాతం ఆడదూడలు పుడతాయని తెలిపారు. తద్వారా మూడు నుంచి నాలుగు సంవత్సరాలలో గ్రామాల్లో పాల దిగుబడి రెట్టింపు శాతం అయ్యే అవకాశం ఉన్నందున పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో పలు గ్రామాల్లో పనిచేస్తున్న ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న సిసిలు ఎపిఎంలు 23 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జెఎసి పిలుపుమేరకు మండల వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్తున్నట్లు సర్ప్ ఉద్యోగులు సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. సెర్ప్ ఉద్యోగులు వారి న్యాయమైన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారి డిమాండ్ కోసం చేపట్టిన సమ్మె విజయవంతం కావాలని ప్రభుత్వంపై ఐక్యంగా పోరాడాలని సిఐటియు మండల కమిటీ కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్ తెలిపారు. వారి పోరాటానికి సిఐటియు అండగా ఉంటుంది విజయం సాధించాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గత కొంతకాలంగా పశ్చిమ నియోజకవర్గంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, ముఖ్యంగా కలుషిత మంచినీరు సరఫరా అవుతున్నాయని, దాన్ని పరిష్కరించాలని సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. పాడైపోయిన బోరింగ్‌లు బాగు చేయాలని, వాటర్ ట్యాంకర్ల ద్వారా యుద్ధ ప్రాతిపదిక మంచినీటి సరఫరా చేయాలని కోరుతూ బుధవారం సర్కిల్‌వన్ కార్యాలయంలో నగరపాలక సంస్థ ఈఈ నారాయణమూర్తిని కలిసి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇచ్చారు. అనంతరం బోయి సత్యబాబు మాట్లాడుతూ విజయవాడ నగరంలో, వైఎస్ఆర్ కాలనీలో 15 రోజులుగా తాగునీటి ఇబ్బందులతో ప్రజలు తీవ్ర అగచాట్లకు గురవుతున్నారని తెలిపారు. కృష్ణా నదిలో కలుషిత నీటి ప్రభావం వలన నీటి సరఫరాలో ఆటంకం ఏర్పడుతుందని విఎంసి అధికారులు చెబుతున్నారన్నారు. సాంకేతిక అంశాలు



సర్కిల్-1 కార్యాలయంలో విఎంసి ఈఈకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు సత్యబాబు, స్థానిక మహిళలు

రోజు రోజుకీ నీటి ఇబ్బందులు పెరుగుతున్నా, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం యంత్రాంగం మరింత చొరవ చూపి ప్రజలకు తాగునీరు సమస్య లేకుండా చేయాలని ఈ సందర్భంగా సత్యబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రవి, స్వామి. శేషాద్రి. లక్ష్మీ భవానీ, దుర్గ, సరల తదితరులు పాల్గొన్నారు.

షర్మిల రాకతో కాంగ్రెస్ బలోపేతం : కిరణ్

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల నేతత్వంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ తెలిపారు. కొండపల్లి కాంగ్రెస్స్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకులు పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్దు బిడ్డ వైయస్ షర్మిల రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారిగా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి వారి నుండి సూచనలను సలహాలను తీసుకుని పార్టీని బలోపేతం చేయాలనే కృతనిశ్చయంతో ఈ నెల 23వ తేదీ ఇచ్ఛాపురం నుండి ఈ నెలాఖరు ఇడుపులపాయ వరకు రాష్ట్రవ్యాప్తంగా చేయబోయే పర్యటనలో భాగంగా ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంలకు విజయవాడ లో మహాత్మా గాంధీ బందర్ రోడ్డు లో వున్న శేషసాయి కల్యాణమండపంలో ఉమ్మడి కృష్ణా జిల్లా నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని, ఈ సమావేశం లో ఏఐసీసీ నాయకులు, సిడబ్ల్యూసి సభ్యులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా తెలిపారు. పిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న తరువాత వారి సమక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పార్టీ నుండి బయటకు వెళ్లిన నాయకులు, కార్యకర్తలు మరలా పార్టీలోకి రావటం జరుగుతున్నది అని, అదే క్రమంలో 26 వ తేదీ విజయవాడలో కూడా పార్టీలో చేరికలు ఉంటాయని బొర్రా కిరణ్ అన్నారు. మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింతా సంజీవరెడ్డి, విజయవాడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, శీలం రామకృష్ణ, అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకులతో తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : రాజీవ్‌నగర్‌లో 15 రోజులుగా మంచినీళ్ల రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై స్పందించిన సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తన సొంత నిధులతో వాటర్ ట్యాంకులతో మంచినీటి సరఫరా చేస్తున్నారు. దీనిపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ లబ్బ వైకుంఠం, డివిజన్ ఇన్‌ఛార్జ్ బత్తుల కొండా డివిజన్ సెక్రెటరీ కోలా శీను టిడిపి కార్యకర్తల్లో మహిళలు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంకు ద్వారా అందజేస్తున్న తాగునీరు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత అధికారులు తీసుకోవాలని కంచికచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు షేక్ మలక్ బషీర్ సూచించారు. కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ మలక్ బషీర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పేదవారి అభివద్ధి కోసం ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. గని ఆత్కూరు ఎంపీటీసీ వెంపరాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనేక గ్రామాల్లో మంచినీటి సౌకర్యాలు లేక ప్రజలు అల్లాడుతుంటే, తమ గని ఆత్కూరులో మాత్రం సక్రమంగా ఉన్న మంచినీటి పైపులైన్ల స్థానంలో కొత్తగా మరలా పైపులైన్లు వేయటంలో అధికారుల ఆంతర్యమేమిటో అర్థం కావట్లేదన్నారు. గని ఆత్కూర్లో నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణ పనులు తక్షణం పూర్తి చేయాలని కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ సాయి శ్రీలక్ష్మి వివరణ ఇస్తూ జల జీవన్ మెషిన్ కింద ఆత్కూరులో మంచినీటి పైపులైన్లు వేసేందుకు నిధులు మంజూరు అవటంతో, మంచినీటి సక్రమ పంపిణీకి కొత్తగా పైపులైన్లు వేసినట్లు తెలిపారు. పిఆర్ఎ ఈ.రవికుమార్ వివరణ ఇస్తూ ఆత్కూర్లో హైస్కూల్ భవననిర్మాణ పనులు ఆగిపోయాయని, రాగానే పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్లు లేని తెల్ల కార్డుదారులు దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ బాలశంకరరావు తెలిపారు. జడ్పిటిసి వేల్పుల ప్రశాంత్ మాట్లాడారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండి మల్లికార్జున రావు, వెలగలేటి మాధవి, ఇన్చార్జి డిఎల్పిఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న పట్ల హర్షం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతి ఎనలేని కృషిచేసిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతదేశ అత్యున్న పురస్కారం భారతరత్న ప్రకటించడం మొత్తం బీసీ వర్గాలకు గర్వ కారణమని పలువురు బీసీ నేతలు వ్యాఖ్యానించారు. నగరంలోని నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన కర్పూరీ ఠాకూర్ శతజయంతి వేడుకల ప్రారంభం కార్యక్రమానికి సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్కాపురం కనకారావు అధ్యక్షత వహించారు. ఠాకూర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం కనకారావు మాట్లాడుతూ భారతదేశం గర్వించతగిన బీసీ నేత కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్రమోడికి కతజ్ఞతలు తెలిపారు. విజయవాడ బీసీ సంఘం ఉపాధ్యక్షులు దాలిపర్తి ధన్వంతరీ మాట్లాడుతూ ఠాకూర్ దుస్తులను ఆయనే ఉతుక్కోవడం ప్రత్యక్షంగా ఒకానొక సమయంలో చూశానంటూ ఠాకూర్ సింప్లిసిటీ గురించి వివరించారు. ఎ.పి. బీసీ సంక్షేమ సంఘం విజయవాడ అధ్యక్షులు మేకా వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు సిహెచ్.వి.వి. సత్యనారాయణ, నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎపి జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు బ్రహ్మయ్య మాట్లాడారు.



కర్పూరీ ఠాకూర్‌కు నివాళులర్పిస్తున్న బిసి సంఘాల నాయకులు

పూర్ణచంద్ర రావుకు పలువురి నివాళి

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక ప్రముఖులు దివంగత తిరుపతి వెంకట పూర్ణచంద్రరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. బుధవారం పూర్ణచంద్రరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం భవానీపురంలోని ఓ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, పోతిన వెంకట మహేష్, కష్ణా పెన్నా మహిళా నాయకులు విజయలక్ష్మి, జనసేన పార్టీ 45వ డివిజన్ అధ్యక్షులు బొమ్ము గోవిందలక్ష్మి నాయకులు బొమ్ము రాంబాబు, 41 డివిజన్ అధ్యక్షులు కూరాకుల సురేష్, 42వ డివిజన్ జనసేన నాయకులు తిరుపతి అనూష, సురేష్, టిడిపి నాయకులు శివాజీ ముదిరాజ్, యేదుపాటి రామయ్య,పత్తి నాగేశ్వరావు, మొవ్వ విజయశ్రీ, అపర్ణ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కెవి హౌసింగ్ బోర్డు కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా కొన్ని ప్రాంతాల్లో ఈ నెల 25వ తేదీ (గురువారం) ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు (2 గంటలు) పాటు భవానీపురం ఎంఐజి-2 బ్లాకులు, పోలీస్‌స్టేషన్ రోడ్డు, విఎంసి కళ్యాణ మండపం ఏరియా, హెచ్‌ఐజి బ్లాకులు, రిలయన్స్ ఫ్రెష్, హెచ్‌ఆర్‌టి సాయి నిర్మాణ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించను న్నట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి డి.శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొంటారని తెలిపారు.

పిచ్చిచెట్ల తొలగింపు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : త్వరలో జరగనున్న తిరుపతమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో చెరువు కట్ట నుండి ముళ్లపాడు రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా, చెరువు కట్టపైన ఉన్న జంగిల్ క్లియరెన్స్ పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.శ్యాంకుమార్, సీనియర్ వైసీపీ నాయకులు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్ పాల్గొన్నారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో పది మంది ఎంపిక

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : స్థానిక నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ నిర్వహించారు. కోడ్ నెస్ట్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలలో సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. కంపెనీ ప్రతినిధులు రగుల్, యశస్వి మూడు దశలలో ఇంటర్వ్యూలు నిర్వహించి అందులో 10 మంది నిమ్రా విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిమ్రా విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైన నారాయణమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అక్బర్ ఖాన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ అజయ్, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపికైన వారిని అభినందించారు.

పోరాటానికి మద్దతు తెలిపిన వారికి ధన్యవాదాలు

● అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి



మాట్లాడుతున్న ఎ.రమాదేవి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : తమ న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం 42 రోజులుగా అంగన్వాడీ లు చేసిన పోరాటానికి మద్దతు తెలిపిన కార్మిక సంఘాల కు,వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని ప్రధాన మైన డిమాండ్ లతో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అంగన్వాడీ ఉద్యోగులు 42 రోజులుగా మొక్కవోని పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని, కుయుక్తులను సైతం ఎదుర్కొని సమ్మెను కొనసాగించి డిమాండ్స్ సాధించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ 42 రోజుల్లో ప్రభుత్వం తమను ఎన్నో రకాల గా ఇబ్బం దులకు, భయ భ్రాంతులకు గురి చేసిందని ఈ నేపథ్య ంలోనే ఎస్మాను ప్రయోగించిన, కలెక్టర్లు నోటీసులిచ్చినా అంగన్వాడీలు బెదరలేదన్నారు. మచిలీపట్నం ప్రాజెక్ట్ సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులు కె.నాంచారమ్మ,పి.రెజీనా రాణి, జిల్లా నాయకురాలు కె.లక్ష్మి, పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం మంగళాపురం పిఏసిఎస్ లో సభ్యత్వం కలిగి ఇటీవల మరణించిన పోతుబోయన స్వాములు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10,000 భార్య ధానలక్ష్మి కి అందించారు. మంగళాపురం పిఏసిఎస్ చైర్ పర్సన్ పేరం నాగిరెడ్డి, ఇన్చార్జి సీఈవో కందుర్తి కమలాకర్ రావు,గ్రామ సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు మతుని గృహం వద్ద బుధవారం అందజేశారు.


సాయం అందిస్తున్న దృశ్యం

బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి కల్కలేట్ (కృష్ణా) : ఉపాధ్యాయులకు పెండి ంగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోరుబాట కార్యాచరణలో భాగంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి కోనేరు సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కె ఏ.ఉమ మహేశ్వర రావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యా యులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న సుమారు 18 వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని గత మూడు సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోక పోగ సమస్యను మరింత జటిలం చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్షపూరితంగా వ్యవహ రిస్తుందని మండి పడ్డారు. ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరుబాట ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్లు వారి ఆర్థిక అవసరాల కోసం దాచుకున్న నగదును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దారి మళ్లించి ఇబ్బందులకు గురి చేస్తుంద న్నారు. ఇప్పటి కైన ప్రభుత్వం వెంటనే బకాయి లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులు బి. కనకరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ వైఖరి నిరసిస్తూ ఈనెల 28 రాజమండ్రి లో నిర్వహించే బహిరంగ సభకు ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. జిల్లా సహాధ్యక్షురాలు జె. ఝాన్సీ ,జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజా శ్రీధర్, సీనియర్ నాయకులు టీవీ రమణ కాంత్, మం డల శాఖ అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండాలమ్మ హుండీ ఆదాయం రూ. 28,88,050

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీల లెక్కింపు బుధవారం నిర్వహించారు. తనిఖీ అధికారిగా వచ్చిన గొడవర్రు గ్రూప్ దేవస్థానములు, కార్యనిర్వహణాధికారి సిహెచ్ వి. సుబ్రహ్మణ్యం, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి (గోపి) , మరియు సభ్యులు పామర్తి వెంకట స్వామి , కొమ్మనబోయిన రవి శంకర్ , గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది సమక్షంలో హుండీలు లెక్కించారు. మొత్తం 65 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.27,51,586, చిల్లర ద్వారా రూ.1,36,464 వెరసి మొత్తం రూ.28,88,050లు


హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమములో బ్యాంకు అధికారులు, సేవా సమితి వారు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని మూడో డివిజన్లో ఇటీవల గుండెపోటుతో మరణించిన దొండపాటి వెంకటేశ్వ రరావు, షుగర్ వ్యాధి కారణంగా కాలు తొలగించిన తణుకుల గణపతి శ్రీదేవికి 15 వేల రూపాయలు ఇరువురికి ఇన్చార్జి ఊచ చంటి సహకారంతో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ హఠాత్తుగా గుండెపోటుతో మరణించిన దొండపాటి వెంకటేశ్వరరావు కుటుంబానికి రూ.5000 అందించి వారి పిల్లలకు విద్యకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. చక్కెర వ్యాధి కారణంగా కాలు తొలగించిన తణుకుల గణపతి శ్రీదేవికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహకారం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ మహమ్మద్ భాషి, చోటే బాజీ, మోకారవి, ఉడుములబుజ్జి, లంకెశ్రీనివాస్, ఈవన మణిబాబు, శాయన శివ,హర్ష, సాయి పాల్గొన్నారు.

రేపు పాటలు పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ క్షేత్రం అభివృద్ధి కమిటీ దివిసీమ లలిత కళా సమితి గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనేవారు 21 సంవత్సరాలలోపు యువతీ యువ కులు పాల్గొనాలని, శు క్రవారం ఉదయం 10 గంటల నుండి ఈ పోటీలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా పది సంవత్సరాల లోపు బాల బాలికలకు ఉదయం తొమ్మిది గంటల కు దేశ భక్తుల వేషధారణ పోటీలు ఉంటాయని తెలిపారు. అనంతరం జరిగే కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని విజేతలకు బహుమతులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల యువతీ యువకు లంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం : వికేఆర్ కళాశాల కేలండర్‌ను బుధ వారం కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి ఆవిష్క రించారు. కళాశాల విశిష్టతను తెలియజేస్తూ ముద్రించిన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ అధ్యాపకురాలు తేజా కుమారి ప్రత్యేకంగా డిజైన్ చేయడం జరిగిందన్నారు. ఆమెను అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఓటర్లకు అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్లోని ఎన్నికల విభాగం మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో నమూనా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా యువ ఓటర్లు తొలిసారి ఓటు వేసే వారికి ఓటు హక్కు వినియోగించుకోవడం, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన సౌకర్యాలు, ఓటర్ల జాబితాలో తమ పేర్లు పరిశీలించుకోవడం తదితర విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని నమూనా పోలింగ్ కేంద్రాన్ని స్థానిక స్టార్ కళాశాల విద్యార్థులు సందర్శించారు. నమూనా పోలింగ్ కేంద్రంలోని సిబ్బంది విద్యార్థులకు ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పించారు.



ఉద్యోగావకాశాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం వారి ఆధ్వర్యంలో అయో గ్లోబల్ ఓవర్సీస్ సంస్థ, వారిచే విద్యార్థులకు విదేశాలలో ఉన్నత చదువు,ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐర్లాండ్ దేశం నుంచి డేవిడ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణరావుతో పాటు ఐర్లాండ్ ప్రతినిధి మేరీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ ఐర్లాండ్లో ఫార్మ విశ్వవిద్యాలయాలు కళాశాల, విదేశాలలో ఐఇ, కర్మిషన్, స్కాలర్షిప్, వసతి తదితర సదుపాయాలపై విద్యార్థులకు అవగావన కల్పించారు. అలాగే ఐర్లాండ్ లో ఉన్న ఫార్మసీ జాతీయ మరియు అంతర్జాతీయ పరిశ్రమలు వివరాలు, వాటి అవకాశాలు, జీత భత్యాల గురించిన వివరాలు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ట్రైనింగ్ ప్లేస్మెంట్ ప్రతినిధి పి ఎల్ వినోదకుమార్, అధ్యాపకులు డాక్టర్ మనం నీ, డాక్టర్ టి. ప్రతి, డాక్టర్. మోహన్ గాంధీ, డాక్టర్ టి. బాలకృష్ణ, కె. హరిమళ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ పార్కు ప్రారంభం


పార్కు ప్రారంభిస్తున్న వై.శ్రీలక్ష్మీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : నగరంలో నూత నంగా రూపుదిద్దుకున్న యర్రా నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ పార్కును రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ పి.రాజాబాబు, మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), మచిలీపట్నం నియోజకవర్గ పార్టీ ఇంచార్జి యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), దివంగత యర్రా నాగేశ్వరరావు తనయుడు యర్రా సుబ్బారావులతో కలిసి 46వ డివిజన్, పంచాయితీ రాజ్ ఎంప్లాయిస్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్, అమృత్, మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ.2.18 కోట్లతో సకల వసతులతో రూపుదిద్దుకున్న యర్రా నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ పార్కును ప్రారంభించారు. పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన దివంగత యర్రా నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆమె ఆవరణలో మొక్కను నాటారు. సువిశాలమైన స్థలంలో నిర్మించిన పార్కులో వాకింగ్ ట్రాక్, చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాట్లు, క్రికెట్ నెట్ ప్రాక్టీస్, సేద తీరేందుకు కుర్చీ బల్లలు, వివిధ రకాల మొక్కల ఏర్పాటు వంటి సకల సౌకర్యాలతో ఆహ్లాదకరంగా పార్కును తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండి బి.రాజశేఖరరెడ్డి, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మీ, శీలం భారతి నాగ కుసుమ రాణి, ముడా చైర్మన్ బొర్రా కనకదుర్గ నాగలక్ష్మీ భవాని, ముడా వీసీ కె.రాజ్యలక్ష్మీ, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ జి.చంద్రయ్య, బందరు ఆర్డిఓ ఎం.వాణీ, తహసీల్దార్ శ్రీవిద్య పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రాథమిక సహకార కేంద్రం ఆధ్వర్యంలో మంజూరైన ఇన్సూరెన్స్ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్ద కొమెర పిఎసిఎస్ చైర్మన్ గువ్వల సత్యనారాయణ రెడ్డి కోరారు. పిఎసిఎస్ పరిధిలో ఉన్న గద్దల వెంకటేష్, రావూరి నరసింహారావులు ఇటీవల మృతి చెందారు. ఈ విషయమై మంజూరైన భీమా నగదును గంపలగూడెం కేడీసీసీ బ్యాంకులో ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చీఫ్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు, మేనేజర్ సుగ్గల కనకదుర్గ, సీఈవో సుగ్గల కృష్ణ, సూపర్వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.


నగదు అందిస్తున్న దృశ్యం

బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. బుధవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని మేరీ స్టెల్లా కాలేజీలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, మేరీ స్టెల్లా కాలేజీ, ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు.. వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి బాలికా దినోత్సవం, బాలికల హక్కుల పోస్టర్లను ఆవిష్కరించి బాలికా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికలకు, మహిళలకు బాసటగా నిలిచేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, లింగ వివక్షత, మానవ అక్రమ రవాణా తదితర సమస్యలను ప్రస్తావించి.. వాటి నిర్మూలనకు సమష్టి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. లింగ వివక్షతను రూపుమాపి.. సమసమాజ స్థాపన అనేది వ్యక్తి నుంచి కుటుంబం నుంచే మొదలుకావాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సిస్టర్ రేఖ మాట్లాడుతూ అమ్మాయిలు తమ భవిష్యత్ ప్రణాళిక, హక్కులతో పాటు జీవితంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, దిశ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వాసవి, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా సమన్వయకర్త ఎ.రమేశ్, బర్డ్స్ ఎన్‌జీవో ప్రతినిధి కె.ప్రకాష్ కుమార్, కళాకారులు ఆర్.పిచ్చయ్య, కళాశాల కరస్పాండెంట్ డా. లేన క్వాడ్రాస్, సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ సిస్టర్ సహాయ మేరీ, సిస్టర్ లావణ్య, ఉషాకుమారి, డాక్టర్ లిటిల్ ఫ్లవర్, స్వప్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

బిషప్ అజరయ్య పాఠశాలలో నిర్వహించిన బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మార్పు ట్రస్ట్ సహకారంతో విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో ప్రతిభ కనపరచిన బాలికలకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి జి. ఉమాదేవి, గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయశ్రీ, సీఆర్ఎఫ్ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబీ, సి డబ్ల్యు సి చైర్ పర్సన్ సువార్త, మానసిక వైద్యురాలు డా. కష్ణకుమారి, మార్పు ట్రస్ట్ ప్రతినిధి సాధిక్ పాల్గొన్నారు.

బిల్డర్ నరసింహారావు మృతి



ప్రజాశక్తి-నందిగామ: నందిగామకు చెందిన ప్రముఖ బిల్డర్ గాడిపర్తి నరసింహారావు బుధవారం రాత్రి మృతిచెందారు. నరసింహారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. నరసింహారావుకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. పలువురు ప్రముఖులు నరసింహారావుకు నివాళులర్పించారు.

మొదటిపేజీ తరువాయి

గోనె సంచుల్లేవు... కల్లాల్లోనే ధాన్యం

93 వేల గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు గోనె సంచులు ఎందుకు ఇవ్వడం లేదని ఆర్‌బికె సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరించిన వెంటనే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్‌లో ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఒకవేళ ఆన్లైన్‌లో ధాన్యం రవాణా దూర ప్రాంతం చూపితే అధికారుల దృష్టికి తీసుకురావాలని, దాన్ని మార్పు చేసి రైతులకు అందుబాటులో ఉన్న మిల్లులకు పంపడం జరుగుతుందన్నారు. రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. గోనె సంచులు అవసరమైన ప్రతి రైతుకు తక్షణమే సంచులు ఇవ్వాలని స్థానిక సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పి రాము, సిహెచ్ వెంకటేశ్వరరావు, జి నాగరాజు, ఉంగుటూరు ఉషా రామా ట్రేడర్స్ యజమాని ఎల్ సంతోష్, విఆర్ఒ మూర్తి, ఉంగుటూరు విఎఎ సూర్యనారాయణ, పొణుకుమాడు సొసైటీ కార్యదర్శి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత ఉట్టిపడేలా ఏర్పాట్లు

తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రాంగణాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. గణతంత్ర వేడుకలలో పాల్గొనే కంటెంజెట్ విభాగాల ప్రదర్శనలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిని చాటేలా వివిధ శాఖల శకటాలను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా శాఖల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, పోలీస్, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

వారిపై కఠిన చర్యలు తీసుకొని వారికి జరిమానాలతో పాటు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. బాలికల హక్కులు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేసినప్పుడే వారికి బంగారు భవిష్యత్తును అందించగలమన్నారు. బాలికలపై వేధింపులు, హింస, దోపిడీ, అవమానాలు, అసమానతలు తదితర సంఘటనలు జరిగిన వెంటనే చైల్డ్ లైన్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ 100, ఉమెన్ హెల్ప్ లైన్ 181 తదితర ఫ్రీ నెంబర్స్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో మహిళలు నిరస

మంచినీటిని అందించడంపై లేదన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను అధికార పార్టీ గాలికి వదిలేసిందన్నారు. వైసిపి నేతల కుర్చీలాటను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, స్థానిక నాయకులు బొంగు రాంబాబు, పి.సాంబిరెడ్డి, కె.సూరిబాబు, టి.ఎర్రన్న, ఎ.నాగబ్రహ్మం, ఎం.హనుమంతరావు, యు.మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చూడాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలకు తాగునీటిలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, నీటిని శుద్ధి చేసే ఫిల్ట్రేషన్ బెడ్స్ ను తరచుగా శుభ్రపరచి, శుద్ధమైన నీటిని ప్రజలకు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 38 వ డివిజన్ లోని కె. ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ లో జరుగుతున్న నీటి శుద్ధతను పరిశీలించారు. కష్ణా నది నుండి వచ్చే నీళ్లలో ఆల్గే ఎక్కువగా ఉండటం వలన, నీటిని శుభ్రపరిచే ఫిల్టర్ బెడ్స్ ని తరచుగా శుభ్రపరచి మరింత శుద్ధి చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఫిల్టరేషన్ బెడ్స్ ను శుభ్రపరిచే క్రమంలో అవసరమైతే లేబర్ని పెంచాలని ఆదేశాలు ఇచ్చారు. నగర పౌరులకు త్రాగునీరు అందించే క్రమం లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, ఎస్ఇ (ప్రాజెక్ట్స్) రామ్మోహనరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కండ్రిక ఇన్నర్ రోడ్ జంక్షన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కండ్రిక ఇన్నర్ రింగ్ రోడ్ జంక్షన్ అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి రోడ్లు మరియు భవనాల శాఖ, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని అక్కడున్న భౌగోళిక స్థితిగతులను బట్టి ఒక ప్రణాళిక సిద్ధం చేయమన్నారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎసిపి మోహన్‌బాబు, రోడ్లు మరియు భవనాల శాఖ డిఈ శశి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి-పెడన : రాష్ట్రంలోని అక్క చెల్లెలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని కత్తివెన్ను, బంటుమిల్లి మండలంలో ఆమె సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా బంటుమిల్లి మండలం చోరంపుడి, కృత్తివెన్ను మండలంలోని చిన్న గొల్లపాలెం, పంతంగానివారిపాలెంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలను వైఎస్ఆర్సిపి శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల సాధికారత సాధికారతకు ఈ ఆసరా పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలన్నారు. ప్రభుత్వం అమలుపరిచే పథకాలలో అధిక శాతం మహిళలకు వర్తింపచేసేలా, వారికి పెద్దపీట వేస్తుందని కొని ఆడారు. ఆయా గ్రామాల్లోని తాగునీరు, డ్రైనేజీ, ఆరు తడి పంటలకు సాగునీరుపై ఆయా గ్రామా ప్రజలు రాము వద్ద మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందిస్తూ వారం పది రోజుల్లో తాగునీరు, సాగునీరుపై చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.



సమస్యలను మొరపెట్టుకుంటున్న గ్రామస్తులు

ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జాతీయ ఓటర్ల దినోత్సవం పండుగ వాతావరణంలో పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఎన్నికల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బుధవారం వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్వోలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ నియోజకవర్గాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ కార్యక్రమాలపై కలెక్టర్ ఆరా తీశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీలు, రంగోలి పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పెయింటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులు అందజేయుట, వద్ధ యువ ఓటర్లను సన్మానించడం వారికి ఫోటో ఓటర్ కార్డులు అందజేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ ఆర్ వో లు కలెక్టర్కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లను చైతన్యవంతం చేయడం, తద్వారా ప్రజాస్వామ్యం బలోపేతం చేయడం జాతీయ ఓటర్ల దినోత్సవం లక్ష్యం అన్నారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు కేంద్ర ఎన్నికల సంఘం వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన పెండింగ్ పనులు ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అన్నారు. డిఆర్ఓ పెద్ది రోజా కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి సురేష్, ఈఆర్వోలు జూమ్ కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

'చైతన్య' విద్యార్థుల విజయ దుందుభి

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్ : ఆసక్తితో చదివితే పోటీల్లో అత్యున్నత స్థానం సాధించ వచ్చని హెచ్ఎం వి.రాజేష్ విద్యార్థులకు సూచించారు. స్థానిక హనుమాన్ జంక్షన్లోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్లో విజయ ఢంకా మోగించారు. ఇటీవల కాలంలో నిర్వహించిన క్యాట్ లెవెల్ -2 ఎగ్జామ్స్ లో చైతన్య పాఠశాల నుండి మ్యాట్లో 24 మంది, ప్యాట్ లో 29 మంది, చాట్ లో 29 మంది, విద్యార్థులు ర్యాంకులు సాధించి, మొత్తం 82 మంది విద్యార్థులు క్యాట్ లెవెల్-2 ఎగ్జామ్లో ఎంపికయ్యారని రాజేష్ తెలిపారు. బుధవారం చైతన్య పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఎంపికయ్యిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం బహుమతులను అందించి అభినంది ంచారు. సి.బ్యాచ్ ఇన్చార్జి మురళీ కష్ణ, ఏవో రమణ, డీన్ రహీమ్, అకడమిక్ కో-ఆర్డినేటర్ ఉదయభాస్కర్, ఎ.జి.యం.పార్థసారథి కూడా అభినందనలు తెలిపారు.

టిడిపి కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి ఇంన్చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 8, 10వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మజా మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్లతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణా, రూరల్ మండలల అద్యక్షులు దింట్యాల రాంబా బు, వాసే మురళీ, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు ఆరేపల్లి పాండు, వడ్డాది నాగరాజు, చుక్కా శేషు, చీకటి శేషుబాబు, దిలీప్, గొర్జి సూర్య నారాయణ శీలం తాతయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని లంకమ్మ మాన్యంలో టిడిపి జనసేన పార్టీల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహానాడు వేదికగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టి బాబు, మతి శ్రీనివాసరావు, మాచవరపు ఆదినారాయణ, అడపా శ్రీనివాసరావు, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో పాల్గొన్న నాయకులు

ఎన్నికల విధుల్లో అప్రమత్తత అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ఎన్నికలకు సంబంధించిన విధులపై పూర్తిస్థాయి అవగాహన అవసరమని, ప్రతిదశలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆర్వో, ఏఆర్వో, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటీ)లకు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేయడంలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ దోహదం చేస్తుందని.. ఎన్నికల విధులపై అధికారులు స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవడం ద్వారా తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించవచ్చన్నారు. పోలింగ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఐటీ వేదికలు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్తో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు నివత్తి చేసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, వివిధ రకాల రిజిస్టర్లు, ఫారాలు, పోలింగ్ స్టేషన్, ఈవీఎం తదితరాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకో వాలన్నారు. అప్డేటెడ్ హ్యాండ్బుక్లను ఉపయోగించుకోవాలన్నారు. సరళమైన భాషలో అత్యంత నాణ్యమైన శిక్షణను పీవోలు, ఏపీవోలు తదితరులకు అందించాలని ఏఎల్ఎంటీలకు కలెక్టర్ డిల్లీరావు సూచించారు. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణకు నిబద్ధత, అవగాహన తప్పనిసరని పేర్కొన్నారు. వివిధ అంశాలపై అవగాహనకు శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ బాలకష్ణారెడ్డి.. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈవీఎం-బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్లకు సంబంధించిన సమాచారాన్ని వీడియోల ద్వారా వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవోలు పి.సాయిబాబు, కె.మాధవి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మల్లవల్లిలో టాటాస్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభం



టాటాస్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్న టాటా స్టీల్ లిమిటెడ్ (లాంగ్ ప్రొడక్ట్స్) వైస్ చైర్మన్ ఆశిషనుపమ్, తదితరులు

ప్రజాశక్తి హనుమాన్జంక్షన్ : నిర్మాణరంగంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన పర్యావరణహితంగా (రెడీమేడ్) సిద్ధంగా ఉపయోగించగల ఉక్కు ఉత్పత్తులను అందించేందుకు టాటా స్టీల్ లిమిటెడ్ నిబద్ధతతో పనిచేస్తుందని టాటా స్టీల్ లిమిటెడ్ (లాంగ్ ప్రొడక్ట్స్) వైస్ చైర్మన్ ఆశిషనుపమ్ తెలిపారు. మల్లవల్లి మోడల్ పారిశ్రామికవాడలో పూర్తి సాంకేతికతతో 8కోట్ల వ్యయంతో నిర్మించిన సామ్రాట్ ఐరన్ ప్రైవేట్ లిమిటెడ్(టాటాస్టీల్ సర్వీస్ సెంటర్)ఉక్కు పరిశ్రమను బుధవారం ఆయన ప్రారంభించారు. నిర్మాణ రంగంలో ఉపయోగించే ఉక్కుఉత్పత్తు లను రెడీమేడ్ (ఉపయోగించేందుకు సిద్ధం)గా తయారు చేయడాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డౌన్స్ట్రీమ్ వ్యాపార రంగంలో పెరుగుతున్న కార్యకలాపాలతో భారతదేశ నిర్మాణ రంగంలో మరింతగా సేవలందిం చేందుకు అవసరమైన సాంకేతిక సామర్థ్యాన్ని, తగిన వ్యవస్థలను నిర్మిస్తూ మల్లవల్లిలో సామ్రాట్ ఐరన్ ప్రైవేట్ లిమిటెడ్ లాంటి సేవా కేంద్రాల ద్వారా మరింత విస్తరిం చేందుకు కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. నిర్మాణరంగంలో సాంప్రదాయక ఉక్కు ఉత్పత్తులకు అతీతంగా సమగ్ర పరిష్కారప్రదాతగా టాటా స్టీల్ మరిన్ని అవిష్కరణలతో దేశవ్యాప్తంగా ఇలాంటి సేవా కేంద్రాలను 10కి పైగా ప్రారంభించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు టాటా స్టీల్ మార్కెటింగ్ చీఫ్ రాహులెమిశ్రా వివరించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో 8కోట్ల వ్యయంతో నిర్మించిన ఫ్యాక్టరీ ఉత్పత్తులతో నిర్మాణరంగానికి సమగ్ర ఉక్కు ఉత్తత్తులను అందిస్తుందన్నారు. తదనంతరం మొదటి ఉత్పత్తులను వారు జెండా ఊపి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సామ్రాట్ గ్రూప్ ఎండీ రాజాజైన్, ఫ్యాక్టరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో ఆదిత్య బదిరుల విద్యాలయానికి, ఆశాజ్యోతి వికాంగుల పాఠశాలకు నిత్యావసరాలు బుధవారం అందజేశారు. బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామానికి చెందిన వీరం జ్ఞానేశ్వర్ రావు, సతీమణి జ్ఞాన సత్య ప్రసన్నం నాలుగో వర్ధంతి సందర్భంగా ఏలూరు రోడ్ లోని మానవతా కార్యాలయంలో మానసిక వికలాంగులైన విద్యార్థులకు అన్నదానంతో పాటుగా ఆదిత్య ప్రిన్సిపల్ ఆకుల వెంకటరమణకు పది రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, కూరగాయలు, కొంత నగదు వారి కుటుంబ సభ్యులు అందజేశారు. మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. మానవత సంస్థ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మారు బోయిన కోటేశ్వరరావు, మానవతా అధ్యక్షులు కూరెళ్ల సుబ్బాచారి తదితరులు పాల్గొన్నారు.

హుండీలు లెక్కింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయం, పులిగడ్డలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల హుండీలు బుధవారం లెక్కించారు. లంకమ్మ అమ్మవారి ఆలయంలో హుండీల లెక్కింపు ఆలయ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు పర్యవేక్షణలో ఈవో యార్లగడ్డ వాసు ఆధ్వర్యంలో మూడు నెలలకు సంబంధించిన ఆదాయం లెక్కించగా మూడు లక్షల 73 వేల 591 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. అదేవిధంగా పులిగడ్డలోని వెంకటేశ్వర స్వామి ఆలయం ఉండి ఆదాయం రెండు సంవత్సరాలకు గాను 1,3, 571 వచ్చినట్లు ఈవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల అభివద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : రహదారుల నిర్మాణం వేగవంతం చేసినట్లు చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి తెలిపారు. బుధవారం చల్లపల్లి నారాయణ నగర్ కాలనీలో రూ.23 లక్షలతో ఏడు జీ.ఎస్.బీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. మౌళిక సౌకర్యాల కల్పనలో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీ ఈఓ పేర్ని మాధవేంద్రరావు, వార్డు సభ్యులు మరీదు భవాని, బళ్ళ లలిత కుమారి, కోట సత్యం, కష్ణ, సోమిశెట్టి రాఘవ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బిసిలను అణగదొక్కుతున్న ప్రభుత్వం : టిడిపి

ప్రజాశక్తి-పెడన : గత నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలోని బీసీలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అణగదొక్కుతోందని టిడిపి ఇన్చార్జ్ కష్ణప్రసాద్ అన్నారు. స్థానిక బ్రహ్మపురములోని దేవాంగ కళ్యాణ మండపంలో జయహో బీసీ సభను పట్టణ పార్టీ అధ్యక్షులు యక్కల సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతుందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు అచ్చం నాయుడు, అయ్యన్నపాత్రుడు, యలమల రామకష్ణుడు, కొల్లు రవీంద్రా లాంటి వారిపై పలు రకాల సెక్షన్ల కింద కేసులను నమోదు చేసి జైల్లో పెట్టిందన్నారు. టిడిపి అధికారంలో ఉండగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 34 శాతం రిజర్వేషన్ కల్పించిందనీ గుర్తు చేశారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు(బుల్లయ్య), బందరు జడ్పిటిసి మాజీ సభ్యులు లంకె నారాయణ ప్రసాద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గురునాథం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి రేడియాలజీపై జాతీయ సదస్సు



మాట్లాడుతునన సదస్సు ఛైర్మన్ జి.వి.మోహన్ ప్రసాద్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఇండియన్ రేడియాలజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ 76వ జాతీయ సదస్సును మంగళగిరిలోని సికె కన్వెన్షన్ సెంటర్ లో ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహిస్తున్నట్లు సదస్సు ఛైర్మన్ డాక్టర్ జి.వి.మోహన్ ప్రసాద్ తెలిపారు. నగరంలోని హోటల్ వివంతలో బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ 'ఇమేజింగ్ బియాండ్ ఇమాజినేషన్' అనే ఇతివత్తంతో జరిగే ఈ సదస్సులో 3,500 మంది డెలిగేట్లు, వందమంది విదేశీ ప్రముఖులు, 330 మంది ఫ్యాకల్టీ వస్తున్నారని తెలిపారు. రేడియాలజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై చర్చలు జరుగుతాయన్నారు. 2024వ సంవత్సరానికి సంఘం జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ విఎన్.వరప్రసాద్ గురువారం పదవి బాధ్యతలు తీసుకుంటారని, ఇది మన నగరానికి, రాష్ట్రానికి గర్వకారణమన్నారు. పది సంవత్సరాల్లో జరిగిన సదస్సులతో పోల్చితే ఇది పెద్ద సదస్సు అని తెలిపారు. గూగుల్ సంస్థకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైంటిస్టులు కూడా సదస్సులో పాల్గొని, రేడియాలజీలో పేషంట్ కేర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం గురించి వివరిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ వి ఎన్ వరప్రసాద్, మరొక ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ కులదీప్ మాట్లాడుతూ ఏడు కాన్ఫరెన్స్ హాళ్లల్లో ఏకకాలంలో 330 లెక్చర్స్ జరుగుతాయని తెలిపారు. సుమారు 16 ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు జరుగుతాయని, రేడియాలజీలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వంద కంపెనీలు ఎక్విప్మెంట్‌ను మోడల్స్, టీవీల ద్వారా ప్రదర్శించనున్నారని అన్నారు. వైస్ ఛైర్మన్ డాక్టర్ వి.సురేష్ మాట్లాడుతూ ఈ జాతీయ సదస్సులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్య విద్యార్థులు 1,500 పోస్టర్స్, ఈ పేపర్స్ సమర్పిస్తున్నారని తెలిపారు. సైంటిఫిక్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ దండమూడి శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించి తెలుగువారికి గర్వకారణమైన స్వర్గీయ డాక్టర్ కాకర్ల సుబ్బారావు పేరుమీద సైంటిఫిక్ గ్యాలరీని సదస్సులో ఏర్పాటు చేశామన్నారు. ఆయన జీవితపు కాలంలో సేకరించిన అరుదైన కేసులకు సంబంధించిన రేడియాలజీ ఫిలింలను గ్యాలరీలో డిస్‌ప్లే చేస్తున్నామని చెప్పారు. రేపు డాక్టర్ కాకర్ల సుబ్బారావు 100 జయంతి అని, ఆయనకు ఘన నివాళు లు అర్పిస్తామని తెలిపారు. సమావేశంలో కోశాధికారి డాక్టర్ బి.ఎస్.ఆర్.ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

మహీంద్రా సుప్రో ట్రక్ ఎక్సెల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్మాల్ కమర్షియల్ వెహికల్స్‌లో మార్కెట్ లీడర్‌గా ఉన్న మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ సరికొత్తగా సుప్రో ప్రాఫిట్ ట్రక్‌ఎక్సెల్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.వి.ఎస్.ఎన్.రావు తెలిపారు. నగరంలోని మహీంద్రా సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన వివరాలను తెలిపారు. డీజిల్, సిఎన్‌సి డ్యూయో వేరియంట్లలో లభ్యమయ్యే కొత్త సుప్రో ఫ్రాపిట్ ట్రక్ ఎక్సెల్ సిరీస్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. సుప్రో ఫ్లాట్ ఫారమ్ విజయంపై ఆధారపడి తీర్చిదిద్దిన, ఫ్రాపిట్ ట్రక్ ఎక్సెల్ సిరీస్ దాని అత్యుత్తమ శక్తి, అసాధారణమైన శైలి, అసమానమైన భద్రత, చాలా గొప్ప సౌకర్యాలతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. చివరి మైలు కనెక్టివిటీని పునర్నిర్వచించటానికి రూపొందించారని తెలిపారు. వివరాలకు ఎం.జి.రోడ్డులోని మహీంద్ర డీలర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.



చెస్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జనవరి 26 నుండి 29వ తేదీ వరకు తిరుచురాపల్లిలోని భారతీదాసన్ యూనివర్శిటీలో జరుగనున్న సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల చెస్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే డాక్టర్ వై.ఎస్.ఆర్.యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ జట్టును ఎంపికచేసినట్లు వర్శిటీ స్పోర్ట్సు బోర్డు సెక్రటరీ డాక్టర్ ఇ.త్రిమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జట్టుకు కోచ్ కమ్ మేనేజర్‌గా డాక్టర్ కె.రామకృష్ణారావు వ్యవహరిస్తారన్నారు. జట్టు క్రీడాకారుల్లో బి.దీపక్ (ప్రభుత్వ వైద్య కళాశాల – అనంతపుర్), పి.స్నేహిత్, బి.గణేష్ (డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ – చిన అవుటపల్లి), సి.హెచ్.నవీన్ (సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల – ఏలూరు), ఆర్.శ్రీ రంగ భాను (ఆంధ్రా మెడికల్ కళాశాల – విశాఖపట్నం), హితేశ్వర్ నాయక్ జి.(డాక్టర్ ఎ.ఆర్.ప్రభుత్వ హెూమియో వైద్య కళాశాల – రాజమండ్రి) ఎంపికయ్యారు.

స్పెల్ బి క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో స్పెల్ బీ క్విజ్ ఫైనల్ పోటీలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ రాజు తెలిపారు. నగరంలోని ఎస్‌బిఐ లైఫ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పెల్ బీ 2023 ఫైనల్ పోటీలలో విశాఖ వ్యాలీ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని ఆర్.మీరా గెలుచుకుందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఫైనల్స్ పోటీలు ఫిబ్రవరి 24న జరుగనుందని తెలిపారు. ఈ గ్రాండ్ ఫినాలేలో వివిధ పాఠశాలల నుండి సుమారు 4043 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. విజేతలుగా నిర్ణయించిన వారికి మెమరీకి ఉపయోగపడేలా వివిధ ఐకాన్ ఐటెమ్స్ ఇవ్వనున్నారని తెలిపారు.

ఆర్‌టిసి డిపోలో డ్రైవర్స్ డే

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : డ్రైవర్స్ డే సందర్భంగా బుధవారం పట్టణంలోని ఆర్‌టిసి డిపో గ్యారేజ్ గేటు ముందు డిపో మేనేజర్ యమ్ రఘురామ్ ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జగ్గయ్య పేట బస్ స్టేషన్‌లో ప్రయాణికుల చేతుల మీదుగా గులాబీ పువ్వు, చాక్లెట్ అందించి డ్రైవర్లందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ జి రాంబాబు, ఆఫీస్ సూపరింటెండెంట్ బి నాగేశ్వర రావు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ చిలకా నాగేశ్వర రావు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

నోటికి నల్లరిబ్బన్లతో యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 18వేల కోట్ల బకాయిలు, ఒకటో తేదీన జీతాలు, 30 శాతం మధ్యంతర భృతి తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఎన్టీఆర్ జిల్లా డీఈవో కార్యాలయం ముందు యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నల్ల రిబ్బన్ ధరించి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ మేరకు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విలేకరులకు తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాము దాచుకున్న డబ్బులు మా కుటుంబ అవసరాలైన వైద్య ఖర్చులు, పెళ్లిళ్ల, చదువులు వంటి అవసరాలకు కూడా ఇవ్వకుండా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెడుతూ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ తీరుని దుయ్యబట్టారు. డిసెంబర్, జనవరి సంక్రాంతి ముందు ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు, తర్వాత నిరసనలు, ధర్నాలు చేసినా నేటికీ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు విడుదల చేయలేద నీ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇన్ని రోజులు ఈ స్థాయిలో బకాయిలు పెండింగ్ పెట్టలేదన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రావు మాట్లాడుతూ



నోటికి నల్ల రిబ్బన్‌తో నిరసన తెలుపుతున్న దృశ్యం

ఉద్యోగులకి ఒకటో తారీకు జీతాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం 15వ తేదీ వరకు పెండింగ్లో పెట్టడాన్ని తప్పుబట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు సంబంధించి 17096 కోట్లు పెండింగ్లో ఉన్నాయి వీటిని చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎం కష్ణయ్య జిల్లా కోశాధికారి పి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి బి.రెడ్డి స్టార్, డి.హరిప్రసాద్, ఎ.అనంత కుమార్, బి.రమణయ్య, కె.సుధానంద్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గోపాల్ కష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల, విజయవాడ సిటీ నాయకులు, వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

టేనర్‌పేట కొండ ప్రాంత వాసుల తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పది రోజులుగా పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్‌లో స్థానిక మహిళలు త్రాగు నీరు సరిగా రాక తీవ్ర కష్టాలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన అధికార ప్రతినిధి, పశ్చిమ ఇన్‌చార్జ్ పోతిన వెంకట మహేష్ బుధవారం అక్కడకు చేరుకోవటంతో స్థానిక మహిళలు ఆయన వద్దకు చేరుకుని సమస్యను విన్నవించారు. మా సమస్యను స్థానిక కార్పొరేటర్ గాని, స్థానిక నాయకులు గాని పట్టించుకోవడం లేదని, పెద్ద ఎత్తున. చాలాకాలంగా ఇబ్బందులు పడుతున్నామని మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై పోతిన వెంకట మహేష్ స్పందిస్తూ స్థానిక మహిళల తమ సమస్యలను విఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కార దిశగా కషి చేస్తానని హామీ ఇచ్చారు.

నేడు వైసిపి పశ్చిమ ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - భవానీపురం

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ హోదాల్లో నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ , ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసీఫ్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం 5 గంటలకు విద్యాధరపురం ఎస్. కన్వెన్షన్ సెంటర్ ప్రాంగణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పార్టీ శ్రేణుల ఆత్మీస సమ్మేళనం సందర్భంగా బుధవారం విలేకరుల సమావేశం జరిగింది.

నందిగామలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పురపాలక సంఘ పట్టణ పరిధిలో ప్రభుత్వం చేపడుతున్న 'జగన్న ఆరోగ్య సురక్షా' కార్యక్రమాన్ని 9వ సచివాలయం డి.వి.ఆర్ కాలనీలో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. జయరాం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



శిబిరంలో హాజరైన వైద్య సిబ్బంది



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

జగ్గయ్యపేట: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 19 వరకు నిర్వహిస్తున్నట్లు మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం.రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తొర్రగుంటపాలెం కార్యాలయంలో బుధవారం భద్రత మాసోత్సవాల బ్యానర్స్, పోస్టర్లు, కరపత్రాలు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెసిపి, రామ్ కో ఆధ్వర్యంలో వాలంటీర్‌లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు, శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎమ్‌డి టి.ఆలం, కెసిపి, రామ్ కో సిమెంట్ సంస్థల సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

జగ్గయ్యపేట: పోచంపల్లిలో గ్రామీణ వ్యవసాయ కషి అనుభవ కార్యక్రమం (అర్ ఏ డబ్ల్యుఇపి)లో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో 6వ రోజు జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా 'పౌష్టికాహారంపై అవగాహన' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కెవికె గహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ అర్.ప్రభావతి మాట్లాడుతూ ప్రస్తుతం అందరూ మహిళలు, పరుషులు సరైన పోషకాహారాలు తీస్కోవడంలేదని, దీంతో ఆరోగ్యకరమైన సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యలను తొలిగించుకోవటం కోసం అందరూ ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ప్రతినిధి డాక్టర్ అర్ బాల మురళిధర్నాయక్, రావెప్ విద్యార్థులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మైలవరం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం మండలం, ఈలప్రోలు గ్రామానికి చెందిన బి.ఫార్మసీ నాల్గో సంవత్సరం చదువుతున్న మందపాటి భవానీకి రూ.20వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తయిన గంగూరి అఖిలప్రియకు రూ.20వేలు కంప్యూటర్ అభ్యసించేందుకు ఆర్థిక సాయం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) అందజేశారు. అనంతరం కొండపల్లి టిడిపి సీనియర్ నాయకులు భయ్యా రాము కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు గుంటుపల్లి సీతారామయ్య, కరణం శివయ్య, దామా హనుమంతరావు, కరిమికొండ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : పట్టణంలో బుధవారం 13వ వార్డులో శ్రీ సాయి దుర్గ రెసిడెన్సి అపార్ట్‌మెంట్‌లో పట్టణ టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.